రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలో డ్రోన్లపై నిషేధం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,మే10ప్రభాతవార్త** : శంషాబాద్ విమానాశ్రాయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రాయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించడం జరిగిందన్నారు.ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.జూన్9వరకుఈ నిషేధం విధించినట్లు వివరించారు. డ్రోన్ల వినియోగంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణా సంచా కాల్చడంపై కూడా నిషేధం విధించినట్లు సీపీ అవినాశ్ మహంతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణా సంచా కాల్చడంపై నిషేధం విధించారు. ఆకస్మిక శబ్దాలు, బారీ ధ్వనులతో ప్రజలకు భయబ్రాంతులకు గురి చేయవద్దని సూచించారు.ఈ నిబంధనలను ప్రజలందరూ అర్థం చేసుకుని పాటించాలని, ఒకవేళ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో చెరకుపంట దగ్ధం

### రూ. 2,50 లక్షల ఆస్థి నష్టం



**పెద్దేముల్,మే 10, ప్రభాతవార్త:** షార్ట్ సర్క్యూట్‌తో చెరుకు పంట దగ్ధమైన సంఘటన పెద్దేముల్ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారంపెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు జితేందర్‌రెడ్డి తన మూరెకరాల పొలములో చెరుకు పంట సాగు చేస్తున్నాడు, శనివారం మధ్యాహ్నం సమయంలో కరెంటుషార్ట్ సర్క్యూట్‌తో చెరుకు పంట పూర్తిగా దగ్ధమైంది. దీంతో రూ. 2.50 లక్షల పంట నష్టం వాటిల్లిందని రైతు జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. పంట నష్టపోయిన పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించి తమను ఆదుకోవాలి ఆయన కోరారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### -పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



మహిళలకు సర్టిఫికేట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి మే10 ప్రభాతవార్త :**
పరిగిపట్టణంలోనిప్రజాభవన్‌కార్యాలయంలో, ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో 3నెలలు ఉచిత శిక్షణపూర్తి చేసుకున్న 70మంది ఎస్సి మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లను పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డిపంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ప్రభుత్వం నిరంతరంపేదప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని, మహిళల ఆర్థికఅభివృద్ధికి సాధించేందుకు ప్రత్యేక పథకాల ద్వారా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.ప్రస్తుత ఆధునిక సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో విరివిగా ఉపాధి,స్వయం ఉపాధి మార్గాలు అనేకంగా ఉన్నాయని,ఆదిశగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు నూతన ఆలోచనలతో వృద్ధి సాధించాలని కోరారు.. బిసి,ఎస్టీ, మైనారిటీకులాలవారికి కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి,వారు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేకదృష్టి సారిస్తామని ఎమ్మెల్యేఅన్నారు.కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీబాబు మోసెస, పరిగి,కుల్కచర్ల మార్కెట్ చైర్మన్,పరశురాంరెడ్డి, ఆంజనేయులు, నాయకులుక్ర ష్ణ,మైపాల్ ,సురేఖరెడ్డి,శశికళ, హనుమంతు, శ్రీనివాస్‌స్ఫూర్తిగ్రామీణ అభివృద్ధిసంస్థ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, మాణిక్లాల్,సాయప్ప,సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాన్ని నడపవద్దు :రూరల్ సిఐ నగేష్



**పెద్దేముల్, మే 10, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాన్ని నడపవద్దని తాండూరు రూరల్ సిఐ నగేష్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండలం కందనెల్లితాండా వై జంక్షన్ వద్ద సిఐ నగేష్ అధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టి వివిద అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐనగేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపెటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగియుండాలని,ట్రిపుల్ రైడింగ్ చెయవద్దని, వాహనాలకు ఇన్సురెన్స్ చేయించుకోవాలని సూచించారు. కారు నడిపెటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, అతివేగంతోవాహనాలను నడపవద్దని అన్నారు. ఇట్టి తనిఖీలలో పెద్దేముల్‌ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, ప్రొబిషనరి ఎస్ఐలు పుష్పలత, నోమన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన ఆలయ కమిటీ చైర్మన్



మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిని చీర్యాల ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ

**కీసర,మే10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణశనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణయాదవ్,నాయకులు నాగభూషణం, శ్రీహరిగౌడ్,హరి పాల్గొన్నారు.

## భారత సైనికులకు సంఘీభావ ర్యాలీ




ఘట్‌కేసర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, మే10,ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శనివారం సాయంత్రం భారత సైనికులకు సంఘీభావంగా నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీఆధ్వర్యంలో దేశ సైనికుల విరోచిత పోరాటానికి త్రివిధ కళాల సైన్యాధ్యక్షులకు సంఘీ భావంగా,చత్తీస్‌ఘడ్‌సరిహద్దులో మావోయిస్టుల దాడిలో అసువులు బాసిన తిక్క సందీప్‌కు నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన జరిపారు.జేఏసీ అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ధర్మశాల నుంచి బస్‌టెర్మినల్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, సోసైటీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీడైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు షేక్‌జహంగీర్, బండారి అంజనేయులు, నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల బాల్‌రాజ్, కొమ్మిడి రాఘవరెడ్డి, అబ్దుల్‌అజీజ్, బొట్టు కృపానిధి, అల్లు కమలాకర్, మొల్గురం జంగయ్య, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, సాల్వేరు కిరణ్, ఎం.ఎ.ఫారూఖ్, బచ్చు నగేశ్‌గుప్త, పల్లె విజయ్‌గౌడ్, ఎండి.సిరాజ్, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం కాంగ్రెస్ ఏకతాటిపైకి వచ్చేనా?

**మహేశ్వరం, మే 10 ప్రభాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని చక్క దిద్దడానికి కొన్నినెలలుగా మాజీ శాసన సభ్యులు కిచ్చన్నగారిలక్ష్మారెడ్డి ప్రత్యేక చర్యలు చేపడు తున్నారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాడానికి గత శాసన సభ,పార్లమెంట్‌ఎన్నికల అనంతరం నియోజక వర్గంలో పార్టీ సీనియర్ల పనితీరుతో పాటు క్రిందిస్థాయి కార్యకర్తల పనితీరును చక్కదిద్దడానికి ఆయన సభలు, సమీక్షలు వ్యక్తి గతంగా ఒక్కొక్కరితో విడివిడిగామాట్లాడుతూ పార్టీ బలోపేతానికి చేపడుతున్నా చర్యలు ఆయన ఆశించినంత స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో పార్టీ నాయకులపై, ప్రజాప్రతినిధులుగా పనిచేసిన మాజీలకు అదనపు బాధ్యతలు అప్పగించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి వెళ్లిన తర్వాత ఆమెస్థానంలో మహేశ్వరం నియోజక వర్గంకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిగా, చివరి క్షణంలో రంగంలోకిదిగిన కేఎల్ఆర్‌కు మహేశ్వరం నియోజక వర్గంలో ఉన్నటువంటి నాలుగైదు గ్రూపులకు ఆదిపత్యం వహిస్తున్న సీనియర్ నాయకులను సమన్వయ పరుస్తూ, అస్థవ్యస్తంగా ఉన్న పార్టీని పూర్వ వైభవంతీసుకు రావడానికి ఆయన కత్తిమీదసాము చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకనాయకుడితో సక్యంగా ఉంటే మరొక సీనియర్ నాయకుడు కొంత అలకపూనడం పార్టీ కార్యక్రమాలకు కొంతమంది వచ్చిరానట్లుగా వ్యహరిస్తున్నప్పటికి వారి మనో బావాలను అర్థం చేసుకుని ఆయన పార్టీపటిష్టత కోసం సామాన్య ప్రజలకు దగ్గరవుతున్నారే ప్రచారం జరుగుతున్న ప్పటికి ఈ 14 నెలల కాలంలో కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆశించినస్థాయిలో కొన్నిగ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌నాయకులు ప్రభుత్వ పథకాలను, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కానీ, వాటీ ఫలాలను అందించడంలోపూర్తిగా వైఫల్యం చెందుతున్నారే విమర్శలు వెలువెత్తున్నాయి. కొంతమంది గ్రామ స్థాయి అధ్యక్షులుగా పదువులు పొందినప్పటికి గ్రామాలలో ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి పథకాలను ఆయాకాలనీ బస్తీవారీగా గ్రామాలలో ప్రచారం కూడా చేయడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి.

కొంతమంది కేవలం కేఎల్ఆర్ దగ్గర కనిపించాలని ఫోటోలు దిగడం, సోషల్ మీడియాలో పెట్టుకోవడంతప్ప..ఆయనఆదేశాలు, సూచనలను ఏమాత్రం పట్టించు కోకుండా నామమాత్రంగా కొనసాగు తున్నారే విమర్శలు గుప్పుమంటు న్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో రుణమాఫీ ఎంతమంది రైతులు పొందారనే వివరాలు సేకరించి ఆయా గ్రామాల్లో అన్ని వర్గాలకు సామాన్యప్రజలకు తెలిసేవిధంగా వారి వివరాలతో కూడిన నివేదికను గ్రామ పంచాయతీల్లో అతికించాలని సూచించిన అత్యదికశాతం గ్రామ శాఖ అధ్యక్షులు పెడచెవినా పెట్టారు.కొన్ని గ్రామాల్లో మాత్రం గ్రామ శాఖ అధ్యక్షులు చురుకైనా పాత్ర వహిస్తూ కేఎల్ఆర్ ఆదేశాలను అమలు పరుస్తున్నారు. గ్రామీణ, మండల స్థాయిలో పార్టీ నాయకుల పని కూడా అంతంతా మాత్రంగానే కనిపిస్తుంది. కేఎల్ఆర్ క్షేత్రస్థాయిలో



మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ కేఎల్ఆర్‌తో పలువులు కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రతినాయకుని పనితీరు, వ్యక్తింగా రాజకీయ సమీకరణలపై దృష్టిసారిస్తేనే స్థానిక సంస్థల్లో ప్రత్యర్థ పార్టీలపై విజయం సాధిస్తదని రాజకీయ మేదావులు అభిప్రాయ పడుతున్నారు.

మహేశ్వరం మండలంలో అనేక మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యక్రమాలకు చుట్టంచూపులా అలా వచ్చి ఇలా వెల్లి పోతున్నావారు అనేకం. దీనిపై కూడా ప్రత్యేక దృష్టి కాంగ్రెస్ పార్టీ ఆయా కులాల వారీగా సమీక్షలు నిర్వహించుకుని పార్టీ విజయం కోసం పనిచేసే వివరాలను సేకరించి స్థానిక సంస్థలకు సిద్ధంగా ఉంటేనే విజయం సాధిస్తామని కొంతమంది క్రిందిస్థాయి నాయకలు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు. ఇక సీనియర్లు పార్టీ పదవులు, నామినెటెడ్ పదవులంటూ పార్టీ కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప తమ గ్రామాల్లో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతంకు కావాల్సిన నాయకత్వాన్ని ఎంపిక చేసుకోవడంలో వైఫల్యంచెందుతున్ననాయకులు అనేకమంది ఉన్నారు. రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో మహేశ్వరం, కందుకూరు మండలాల్లో స్థానిక ఎన్నికలు అనివార్యం అయితే స్థానికంగా సీనియర్ నాయకులమని చెప్పుకుంటున్న కొంతమందికి అగ్నిపరీక్ష కానుందా,ఆ సమయంలో కేఎల్ఆర్ ఎలాంటివారినిఅభ్యర్థులుగారంగంలోకి దింపుతారో అనేప్రశ్నలుసర్వత్ర వ్యక్త మవుతున్నాయి.

# ధ్వంసమైన రోడ్లు .. నరకప్రాయమైన ప్రయాణం



మండల కేంద్రం సమీపంలో సంవత్సరాలుగా పాడై ఉన్న ప్రధాన రోడ్డు

**నవాబుపేట మే10,ప్రభాతవార్త** : మండలంలోకొన్నిరోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. గుంతల మయమైప్రయాణంనరకప్రాయమై యింది.ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై రాకపోకలు సాహసంతో కూడినదిగా మారింది. వికారాబాద్ మండల పరిధిలోని మైసమ్మ ఆలయం కూడలి వద్ద నుండి మండలం మీదుగా శంకర్‌పల్లి మండలం సరిహద్దు వరకు ఉన్నరోడ్డునిర్మాణం పనులు ప్రారంభించి దాదాపు ఐదు సంవత్సరాలు గడుస్తున్న నేటికి పూర్తిచేయక పోవడం అధికారుల పనితీరునుప్రశ్నించేదిగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.
ఎట్టకేలకు మైసమ్మ ఆలయం వద్ద నుండి ఎక్‌మామిడి వరకు ఇటీవలే పనులు పూర్తి చేశారు. అక్కడ నుండి దాదాపు కిలో మీటరు దూరం వరకు నేటికి నిర్మాణంలోనే ఉంది దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వర్షాకాలం ముంచు కోస్తున్న తరుణంలోనైనా త్వరగా పనులు పూర్తి చేయాలని నిత్యం జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగించేవారు కోరుతున్నారు.
ఇదేరోడ్డు మండల కేంద్రం సమీపంలో ప్రభువాటిక నుండి మాదిరెడ్డిపల్లి వనభూమి వెంచర్ వరకు

### ఏళ్ళు గడుస్తున్న పూర్తికాని నిర్మాణాలు

కూడా రోడ్డు ధ్వంసమై వాహన చోదకులకు చుక్కలు చూపిస్తున్నతీరు చర్చనీ యాంశమైయింది. ఈ వేసవిలోనైనా రోడ్డు పూర్తిచేస్తారని వర్షకాలంలో ఏ ఇబ్బంది ఉండదని భావించిన మండల ప్రజలకు నిరాశేమిగిలింది. ఈసారి కూడా ఈరోడ్డుపై ప్రయాణం నరకప్రాయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదుగో పనులు పారంభమవుతాయి. అదిగో పనులకు శంఖుస్థాపన చేస్తారని అనుకొని సంబురపడిన మండల ప్రజల సంబరంపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం పిడుగులు వేశారని పలువురు అసహనం వ్యక్తంచేస్తున్నారు. మండల కేంద్రంలో డివైడర్ నిర్మాణం చేయించి రోడ్డునువిస్తరించనున్నారని ఈనేపథ్యంలో మండల కేంద్రంలో రోడ్డుసమస్య తీరుతుందని భావించి నప్పటికి ఎక్కడవేసినగొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఇక్కడ నాయకులకు రాజకీయ విమర్శలు, సద్విమర్శలకు తప్ప ప్రజా సమస్యలపై మాట్లాడే ఓపికలు లేకపోవడం దురదృష్టకరమని పలువురు విచారంవ్యక్తం చేస్తున్నారు. గతంలో ఓపార్టీ నాయకులు కొంత హల్‌చల్ చేశారు. వదిలేశారు.
ఈనేపథ్యంలో కూడా సంబంధిత అధికారుల్లో కాంట్రాక్టుల్లో ఏలాంటి స్పందన లేదని సమస్య పరిష్కారానికి నోచుకోలేదని కొందరు అన్నారు. ఇంతటి నిర్లక్ష్యం ఎక్కడ ఉండక పోవచ్చని ప్రజా సమస్యఏళ్ళతరబడిపరిష్కారానికినోచు కోకపోవడం విడ్డూరమని ఇది ముమ్మాటికి ప్రజా ప్రతినిధులునిర్లక్ష్యమేనని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ప్రధాన రోడ్డు నుండి చిట్టిగిద్ద మీదుగా చిట్టిగిద్ద రైల్వేస్టేషన్ వరకు ఉన్న బీటి రోడ్డు కూడా పాడై చాలా రోజులుగానిత్యంరైళ్ళ కోసం రాకపోకలు సాగించే వారికి ఇబ్బందిగా మారింది. ప్రధాన రోడ్డు నుండి ఎల్లకొండ మీదుగా గుల్లాగూడ రైల్వేస్టేషన్ వరకు ఉన్న రోడ్డు, ఇక్కడనుండి గుబ్బడిఫత్తేపూర్ వరకు ఉన్నరోడ్డు, సంగారెడ్డి జిల్లాకొండాపూర్ మండలం మన్‌సాన్ పల్లి మీదుగా మండల పరిధిలోనిమూభారక్‌పూర్‌వరకు ఉన్నరోడ్డు, పులు మామిడి నుండి లింగంపల్లి మీదుగా ఎల్లకొండ వరకు,సదాశివపేటప్రధానరోడ్డు నుండి కుమ్మరిగూడ వరకు ఉన్న రోడ్డు పాడై ప్రజలు కాకపోకలుసాగించేవారికితీవ్రఇబ్బందిగా మారింది.రోడ్లు పాడైసంత్సరాలు గడుస్తున్నకనీసం మరమ్మతులకు కూడా నోచుకోకరాకపోకలకు ఇబ్బందిగా మారిన పట్టించుకునే నాథుడు లేక పోవడంవిచారకరమని ఆయాగ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ సమస్యలకు సంబంధించిన ప్రత్యేకశాఖలు పనిచేస్తున్న తరుణం లోసంవత్సరాలు గడుస్తున్న సమస్యపరిష్కారానికి నోచుకోకపోవడంపాలకుల పనితీరును, సంబంధిత అధికారులు బాధ్యతను ప్రశ్నించేదిగా మారిందని ఇకనైనా మేలుకోని ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలసహనాన్ని పరీక్షించవద్దని పలువురు హెచ్చరిస్తున్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య



విద్యార్థిని భావన (ఫైల్ ఫోటో)

**ఇబ్రహీంపట్నం,మే 10, ప్రభాతవార్త:**
రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం బీటెక్ మూడోసంవత్సరంచదువుతున్న విద్యార్థిని అనుమానా స్పదస్థితిలో హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల తెలిపిన కథనం ప్రకారం.. ఖమ్మంజిల్లా, తల్లాడ మండలం, కందనవెల్లి గ్రామానికి చెందినఅల్లూరిశశిరెడ్డి కూతురుభావన (20) ఇబ్రహీం పట్నంలోని ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ మూడో సంవత్సరం చదువుతుంది.
కాగా కళాశాల క్యాంపస్ హాస్టల్లోనే ఉంటూ చదువుతుంది.తనతోపాటుహాస్టల్‌గదిలో మరో విద్యార్థినిలు ఉంటున్నారు. సెలవులు రావడంతో స్వస్థలాలకు వెళ్లిపోయారు.భావన శనివారం కళాశాల వార్షికోత్సవంలో అవార్డు తీసుకోవాల్సి ఉండడంతో ఇక్కడే ఉండిపోయింది.
హాస్టల్ గదిలో శనివారం ఉదయం పది గంటల ప్రాంతంలో ఫ్యాన్కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.
సమాచారం అందిన వెంటనే ఏసీపీ కేవీవీ రాజు, సీఐ జగదీష్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షి ంచారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. కాగాభావనరాత్రిరెండు గంటలపాటు ఫోన్లో ఎవరితోనో మాట్లాడినట్లు తెలిసినట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నంప్రభుత్వఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చందర్సింగ్ తెలిపారు.
విద్యార్థి సంఘాల ఆందోళన.. కళాశాల విద్యార్థిని భావన మృతిపట్ల ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులు వేర్వేరుగా కళాశాలగేటుముందు ఆందోళనకు దిగారు.కళాశాల ఆవరణలో హాస్టల్ నడుపుతూ అవసరమైన శ్రద్ధ తీసుకోకపోవడంతోనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందని ఈ విషయమై తగు విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.
కాగా ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్టుచేసి స్టేషన్ కు తరలించారు.

## దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం



ఎంపి ఈటెల రాజేందర్ సమక్షంలో బిజేపి పార్టీలో చేరుతున్న నాయకులు

**కీసర,మే10,ప్రభాతవార్త:** దేశ అభివృద్ధి బిజేపితోనే సాధ్యమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు.శనివారం నూతనంగా ఎన్నికైన మండల బిజేపి పార్టీ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ ఆద్వర్యంలో జిల్లా రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ సూచనల మేరకు మండల నాయకులు,కార్యకర్తలతో భారీఎత్తునఎంపి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దేశంలో బిజేపి పార్టీచేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి వివిద పార్టీల నాయకులు బిజేపి పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రూరల్ మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి,జిల్లా నాయకులు మామిండ్ల శ్రీనివాస్,వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.బిజేపి పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిద పార్టీల నుండి బిజేపి పార్టీలో చేరడం జరుగుతుందని మండల బిజేపి పార్టీ అధ్యక్షులు కోల బాలరాజుయదవ్ అన్నారు.మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సమక్షంలో చీర్యాలగ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బిజేపి పార్టీలో చేరడం జరిగింది.ఇందులోమాజీసర్పంచ్‌కోలఅశోక్ యాదవ్ తన అనుచరవర్గంతో ారీఎత్తునబిజేపిపార్టీలోచేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు చిందంనాగేష్,బోడ శ్రీనివాస్, శ్రీశైలం, సత్య నారాయణ,కోల మహంకాళి,రావుల ముత్యం,కోల మల్లేష్ యాదవ్, సత్యం,చీరసురేష్, భూపాల్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, ఆంజనేయులు,రామక్రిష్ణగౌడ్,పాపయ్య, మల్లేష్, మధు, కోలమహేందర్‌యాదవ్, వెంకట్‌యాదవ్, పండుగ మురళి, రమేష్‌గౌడ్, శివశంకర్, శ్రీనివాస్,దుర్గంవేణు,నవీన్‌రెడ్డి,రవీందర్,బత్తుల కుమార్ ,నరసింహ్మా ,సురేష్ ,వంశిరెడ్డి, చందర్,శ్రీనివాస్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



అంజయ్యయాదవ్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

**జిల్లెడుచౌదరిగూడ, మే, 10 ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శనివారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోబిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ ఆధ్వర్యంలో కెక్‌కట్‌చేసిఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ బిసిసేనకు పెరుగుతున్న ఆదరణ

### చించోడ్ గ్రామ బిసిసేన మహిళా కమిటీ ఎన్నిక



చించోడ్ నూతన బిసిసేన మహిళా కమిటీ కార్యవర్గం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే10 :** మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో జాతీయ బిసిసేన మండల అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బిసిసేన నాయకులు మాట్లాడుతూ బీసీలు విద్య, సామాజిక, ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, బిసిలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అన్ని రంగాల్లో ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బిసి సేన గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా వడ్ల సుజాత, ఉపాధ్యక్షురాలిగా చాకలి కల్పన, కార్యదర్శిగా గుంటి రంగమ్మ, బండాల శకుంతల, కోశాధికారిగా వడ్ల సుమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, తాలుకా కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, నాయకులు చిన్న బాల్‌రాజ్, చౌదరిగూడ మండల అధ్యక్షురాలు పేట జయ, మహిళా కార్యవర్గం ప్రవంతి, వసంత, శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ, మార్కమ్మ ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**యాచారం, మే9, ప్రభాతవార్త :** ఆలయాల అభివృద్ధి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత మానవ మన గడ అభివృద్ధి చెందుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మల్కిజ్ గూడ గ్రామంలో ని ఎల్లమ్మ మార్కమ్మ ఆలయాల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో మొక్కులు మొక్కారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధుల మంజూరు కోసం తనవంతు కృషి ఉంటుందన్నారు. ప్రాచీన సాంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంలోఆలయాల అభివృద్ధిఎంతోఅవసరమన్నారు. కార్యక్రమంలో పట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, యాచారం మాజీ వైస్ ఎంపీపీ కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల భాన్కర్‌గుప్త, మార్కెట్‌కమిటీడైరెక్టర్‌మన్కూర్‌నరసింహ, లిక్కి పాండురంగారెడ్డి, మూడేడ్లవెంకటరెడ్డి, వరికుప్పల సుధాకర్, నెర్రెశ్రీశైలం, వెంకట్ రెడ్డి, గ్రామస్తులుపాల్గొన్నారు.

## శ్రీ తిరుమలనాథస్వామివారి జాతర ఉత్సవాలు

**పూడూరు, మే10, ప్రభాతవార్త:** పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్లలో వెలసినతిరుమలనాథస్వామి(యోగానంద లక్ష్మీనర్సింహ్మ స్వామి) జాతరమహోత్సవాలను ఈనెల 11నుండి 15వతేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కమ్మీబాయి పెంటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 11-5-2025 ఆదివారం ఉదయం 11గంటలకు అఖండ దీపారాధన, ధ్వజారోహణము, 12-5-2025సోమవారం సాయంత్రం 6గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం, అన్నదానం, రాత్రి 10 గంటలకు రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. 13-5-2025వ ంగళవారంరాత్రి10గంటలకు దీపోత్సవం 14-5-2025 బుధవారం ఉదయం 8-30 గంటలకు సహస్ర పుష్పార్చన, 15-5-2025 గురువారం ఉదయం 10-30 గంటలకు చక్రతీర్థం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు వివిధ జిల్లాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి

### -ఆర్‌అండ్‌బి ఏఈ శ్రీకాంత్‌రెడ్డి

**కొడంగల్, మే 10ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలో చేపట్టనున్న రోడ్డు విస్తరణపనులకుప్రజలు, ప్రజాప్రతినిధులు, దుకాణదారులు, స్థానిక నివాసులుసహకరించాలని ఆర్‌అండ్‌బి ఏఈశ్రీకాంత్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 4కిలోమీటర్లు నిర్మించే రోడ్డుకు రూ. 45కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. తాండూర్-మహబుబ్‌నగర్ రోడ్డును 100ఫీట్ల వెడల్పుతో నాలుగు లైన్లుగా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలోభాగంగాశనివారం మార్కెవుట్ చేపట్టారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళు కోల్పోతున్న వారి వివరాలను అధికారులు సేకరించారు.

## ఘనంగా కేపీఆర్ఐటీ వార్షికోత్సవం

**ఘట్‌కేసర్, మే10, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని చేర్యాల్ మాజీ ఎమ్మెల్యే-కేపీఆర్ఐటీ చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో జరిగిన వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సాంకేతిక, సాంస్కృతిక వార్షికోత్సవం 'ఆరోహణ్ 2025' లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలక్రిష్ణారెడ్డి, జేఎన్‌టియూ హైదరాబాద్ డైరక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బి.బాలునాయక్‌లు హజరై ప్రసంగించారు. ఎ. రెండో రోజు వార్షికోత్సవ వేడుకల్లో టాలీవుడ్ గాయని గీతామాధురి, సంగీత దర్శకుడు అనుదీప్‌దేవ్‌లు ప్రత్యేక సంగీత ప్రదర్శనలతో విద్యార్థులను అలరించారు.

ఈలైవ్ మ్యూజికల్ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అతిధులను చైర్మన్ ప్రతాపరెడ్డి శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, కార్యదర్శి కొమ్మూరి రాకేశ్‌రెడ్డి, స్ట్రాటజీ ప్లానింగ్ డైరక్టర్‌కొమ్మూరి దివ్య, డైరక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జె.సంతోష్

**మెదక్‌అర్బన్, మే10, ప్రభాతవార్త:** కార్మిక వ్యతిరేక 4లేబర్‌కోడ్స్ నురద్దు చేయాలని కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలు ఉపాసంహరించు కోవాలని ఈనెల 20నజరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయలి. సమ్మె కు సంబంధించిన వాల్ పోస్టర్ ను మెదక్ టౌన్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జె. సంతోష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో 4 లేబర్‌కోడ్‌లను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు.

20252026 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది అన్నారు. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపంలో దాల్చే ఆర్థిక విధానాలకు విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షి ంచుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్య సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించే అన్నారు. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కె ఎం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని అన్నారు. సమ్మె రోజున గ్రామీణబందుకు ఎస్ కె ఎం పిలుపునిచ్చింద న్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మెను సమాయ్నత్త కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల లను 5 శాతం ఉన్న పెట్టుబడిదారుల వద్ద 70 శాతం ఆదాయం పోగుపడగా, 50 ప్రజల వద్ద కేవలం 3 శాతం మాత్రమే ఉండి రోజు గడవడమే కష్టంగా మారిందని అన్నారు.

పేదరికం 17 నీకి పెరిగిందన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలుకార్మిక, పేదప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాలు తర్వాత కూడా కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు ముప్పు వాటిల్లిందని అన్నారు.

కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారనీ అన్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని అన్నారు. సామాజిక భద్రత పథకాలను నిధులు తగ్గిస్తుందని అన్నారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించేసిందని అన్నారు. పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతుందన్నారు. చట్టాలు అమలు చేయని యజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగం మార్చడం స్కీమ్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించకుండా వేట్టి చాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లు రూపొందించారని అన్నారు. ఈచ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మెలేని పరిస్థితిలను ఈకోడ్ ల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

అందుకే నాలుగు లేబర్ కోడ్‌లను తిప్పికొట్టి కార్మికచట్టాలను కాపాడు కోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు. నేపథ్యంలో 2025 మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో యాచారం మండలంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు యూనియన్ నాయకులు బాలనర్సు, సాయిలు, శౌకత్‌అలీ, హలీమ్, రాజు, కృష్ణ, కుమార్, కొమరయ్య, గట్టయ్య, రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత అంజయ్య యాదవ్



అంజయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన నాయకులు

**కొందుర్గు, ప్రభాతవార్త, మే10 :** షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అంజయ్య యాదవ్ అభివృద్ధి ప్రదాత అని మాజీ మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎలుగంటి శ్రీధరనరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా అంజయ్య యాదవ్ షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ఆ ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ప్రజల గుండె చప్పుడు అంజయ్య యాదవ్ అని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామానికి బీసీ రోడ్డు నిర్మించిన మహానేత అంజయ్య యాదవ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుఎదిరరామకృష్ణ, రామగల సుందర్, బంధులాల్, రెడ్డి నర్సింహులు, దర్గా రాంచంద్రయ్య, కుమ్మరి బాలరాజు, ప్రేమ్ కుమార్, గంటల రాజు, జిల్లెల్ల ప్రభుదాసు, కారుకొండ యాదగిరి, దయ్యాల శేఖర్, చిన్న చంద్రశేఖర్, మాలకుంట్ల సాయన్న, పటేల్ ప్రవీణ్, గొంగళ్ల సంజయ్, పటేల్ రవిశంకర్, అబ్దుల్ కలాం, బోడంపాడు చెన్నయ్య, రాజు పాల్గొన్నారు.

## మురళినాయక్ అమర్ రహే..

**నందిగామ మే 10 ప్రభాతవార్త:** దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ త్యాగం మరువలేనిది, వెలకట్టలేనిది అని నందిగామ మండలం సిడి తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, జటావత్ లక్ష్మణ్ నాయక్ లు నివాళులర్పించారు. దేశ సరిహద్దులో పాకిస్తాన్ జరిపిన దాడుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందినమురళి నాయక్ యుద్ధభూమిలో మరణించారన్న వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. వీర మరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళి నాయక్ మృతి ఆయన కుటుంబసభ్యులకు తీరని లోటని, కేంద్ర రాష్ట్ర మురళి నా కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



-కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడ్గుల, మే10, ప్రభాతవార్త:-** మాడ్గుల గ్రామంలో మాజీ సర్పంచ్ సూదినిసునితకొండల్‌రెడ్డి మామ సూదిని నర్సిహ్మరెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వారి కుటుంబ సభ్యులకుప్రగాఢసానుభూతి తెలిపారు. వాసవి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లఆర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సూదిని రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, నాయకులు సూదిని శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధానికి మాజీ సైనికులు సిద్ధం

**యాచారం, మే9, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన కాశమల్ల యాదయ్య 1986 2004 వరకు రక్షణ శాఖలో పనిచేశారు. నేడు యూనియన్ బ్యాంకు లో గార్డుగా పని చేస్తున్నారు. భారత్ పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో ఎక్స్ సర్వీస్ మెన్ మాజీ సైనికులను యుద్ధానికి రమ్మంటే సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 1986 నుండి 2004 వరకు 17 సంవత్సరాల నాలుగు నెలలు రక్షణ శాఖలో పనిచేసినట్లు పేర్కొన్నారు. నేటికీ దేశ రక్షణ కోసం పిలిస్తే సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

### -దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్



**దౌల్తాబాద్, మే 10, ప్రభాతవార్త:** ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో వాహన చోదకులను బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చెశారు. ఈ సంధర్బంగా ఎస్సై మాట్లాడుతూ...ట్రాఫిక్ నియామాలైన ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్, వితౌట్ హెల్మెట్ లాంటివి చేస్తే కఠినంగా చట్టపరంగా మోటార్ వెహికిల్ చట్టం కింద జరిమానాలు విధించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. మద్యం త్రాగి డ్రైవింగ్‌చేస్తేఅట్టివ్యక్తులపైకేసులునమోదు చేయడం జరుగుతుందని, ప్రజలందరు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరిస్తూ వారి కుటుంబాలకు ఇంటి పెద్ద దిక్కులు కోల్పోకుండా చూసుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజగోపాల్ గౌడ్‌ను కలిసిన వేముల మల్లేష్



జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ ను సన్మానిస్తున్న మల్లేష్

**శంషాబాద్, మే 10, ప్రభాతవార్త :** బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ ను బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ... బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి సమిష్టిగా కలిసి పని చేయాలని కోరారు. కష్టపడి పని చేసే నాయకులు కార్యకర్తలకు బిజెపిలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ సమగ్రత, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ వైపు ప్రజలను ఆకర్షించే విధంగా పనిచేయాలన్నారు.

# ఘనంగా శ్రీ రంగనాథ స్వామి కల్యాణోత్సవ వేడుకలు

## హాజరైన నాయకులు వజ్రేశ్, హరివర్ధన్‌రెడ్డిలు

**ఘట్‌కేసర్ రూరల్, మే 10, ప్రభాత వార్త:** యంనంపేట్‌లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయ బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ నర్రీ మంజులశ్రీశైలం యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి కల్యాణోత్సవానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొని కల్యాణోత్సవ వేడుకలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, ఆలయ ఈవో ఎల్. భాగ్యలక్ష్మీ, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సగ్గు శ్రీనివాస్, పి. సహదేవ్ గౌడ్, కొండల్ గౌడ్, కే. వినోద్, ఈ. రామకృష్ణ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు పత్తెపు పోశెట్టి,



రంగనాథ స్వామివారి కల్యాణోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్ తదితరులు

పోలగోని శ్రీకాంత్ గౌడ్, నల్లరాళ్ల శ్రీలతసత్యనారాయణ రెడ్డి, నునావత్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు. స్వామివారి కల్యాణోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

## నానక్ నగర్‌లో మురుగునీరు సమస్య



నానక్‌నగర్ లో రోడ్డుపై మురికీ నీరు మురికి కాలువలో కట్ట వేసిన రైతులు

**యాచారం మే 9 ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామంలో మురికి నీటి సమస్యతీవ్రంగాఉందనిఅధికారులకుచెప్పిన పట్టించుకునే నాధుడు కరువయ్యడని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన దారిలో ఉన్న మురికి కాలువను రైతులు మురుగునీటి అవసరం ఉన్నన్ని రోజులు వాడుకొని వరిచేను కోతకొచ్చిన సమయంలో అడ్డుకట్ట వేసి రానివ్వకుంటా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురికినీటితో రోడంత అశుభ్రతగా మారిరోగాల భారిన పడుతున్నామని వారం రోజులుగా నిర్లక్ష్యంగా ఉన్నారని అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రైతులకు సర్ది చెప్పడమా ప్రత్యన్న ఏర్పాట్లు చేయాడం చేసి గ్రామంలో మురుగ్నీరు నిల్వను తొలగించాలని విన్నవిస్తున్నారు. మురికి నీటి సమస్య పరిష్కరించకపోతే ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

## బిపిఎల్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేత ఆర్ సిబి.



విజేతగా నిలిచిన ఆర్సిపి జట్టుకు కప్ అందజేస్తున్న పసుల బుచ్చయ్య

**నందిగామ మే 10 ప్రభాతవార్త :** నందిగామ మండలం బండోని గూడలో శనివారం జరిగిన బిపిఎల్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ముంబై ఇండియన్స్ వర్సెస్ ఆర్ సి బి మధ్య శనివారం ఉదయం స్నేహ పూరిత వాతావరణంలో జరిగింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ముంబై ఇండియన్స్ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ దిగిన ఆర్ సి బి నిర్ణీత పది ఓవర్లో 51 పరుగులు చేసింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు42 పరుగులుచేసి చేతులు ఎత్తేసి ఓటమిని చవిచూసింది. విజేతగా నిలిచిన ఆర్ సి బి విన్నర్ జట్టుకు బండోని గూడకు చెందిన పసుల బుచ్చయ్య క్రీడాకారులను అభినందిస్తూ కప్ అందజేశారు. నువ్వా నేనారీతిలో పోరాడిన ముంబై ఇండియన్స్ రన్నర్ కప్ తో సరిపెట్టుకుంది. టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బండ ప్రశాంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచి నగదు బహుమతిని అందుకున్నారు. పార్టీలకతీతంగా స్నేహపూరితవాతావరణంలో బిపిఎల్2టోర్నమెంట్‌జరగడం గర్వకారణమని పసులబుచ్చయ్య, జట్టకుమార్‌లుఅన్నారు. ఈవేడుకలో ముంబై ఇండియన్స్.. ఆర్‌సిబి జట్టు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## సోమారం గ్రామంలో జింక ప్రత్యక్షం



మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామ పంట పోలాల్లో ప్రత్యేక్షమైన జింక

**మేడ్చల్, మే 10. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామ పంట పోలాల్లో జింక ప్రత్యక్షమైంది. శనివారం సాయంత్రం గ్రామ శివారులోని చింతల చెరువు పక్కన గల పంట పోలాల్లో జింక ప్రత్యక్షమౌవ్వగాగమనించినస్థానికులు, గ్రామస్తులుదానిఆసక్తిగా తిలికించారు. కాగా చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశ్రమలు, పంటపోలాలు, జన సంచారం ఉన్న ప్రాంతంలో జింక ఎలా వచ్చిందో ఎవరికి అంతుపట్టలేదు. ఈ విషయాన్ని స్థానికులు ఆటవీశాక అధికారులకు సమాచారం అందించారు. సాయంత్రంవరకు గ్రామస్తులు, అటుగా వెళుతున్న ప్రయాణికులు జింకను ఆసక్తిగా తిలికించారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే10 :** షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని రామలింగేశ్వర ఆలయం, ఎలికట్ట భవానీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించి, ఆయన ఆయురారోగ్యాలతో పాటు రాజకీయ అభివృద్ధి సాధించాలని ప్రార్థనలు చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం పట్టణంలోని మలయాళ స్వామి ఆశ్రమంలో వృద్ధులకు బీఆర్ఎస్ నాయకుడు వీరేశం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కవితషాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్లకవితఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ లేఖను పంపించారు. సైనికుడికోసం దేశంపై మన భక్తికి చిహ్నంమాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌దేశం కోసం, మనకోసం ప్రాణాలను అడ్డుపెట్టి శత్రుదేశంతో పోరాడుతున్న భారత సైనికులకు మనమందరం అండగా నిలిచే సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలోని రెడ్‌రోజ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించగా, 146 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ కుట్ర పూరితంగా, ఐక్యరాజ్యసమితి ఆదేశాలను సైతం లెక్కచేయకుండా దేశ సరిహద్దు ప్రాంతాలలో కాల్పులకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో పాటు భారత సైనికుల ప్రాణాలు తీస్తుండడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన సాయుధ దళాల పోరాటపటిమ దేశానికే గర్వకారణమని అన్నారు. ఇలాంటి సమయంలోనే మనమంతా దేశ సైనికులకు అండగా నిలవాలని, యుద్ధంలో పోరాడుతూ ఎంతో మంది సైనికులు తీవ్ర గాయాలపాలై, రక్త లేమితో ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకే సైనికులకు అండగా నిలిచేందుకు అన్ని వర్గాల ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. తన జన్మదినం సందర్భంగారక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా వివిధ గ్రామాల నుండి యువకులు, కార్యకర్తలు వచ్చి రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.